


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

బుధవారం 24 - సెప్టెంబర్ - 2025 | ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు


# కోస్తాంధ్ర



| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

# గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ.పలువురు మంత్రులు సందర్శన



**విజయవాడ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** విజయవాడలో జరుగుతున్న దసరా ఉత్సవాల రెండో రోజైన మంగళవారం దుర్గమ్మను గాయత్రీ దేవి రూపంలో అలంకరించారు. 60,641 మంది యాత్రికులు దుర్గమ్మను దర్శించుకున్నారు. పలు రకాల సేవలు, దర్శన టికెట్ల రూపంలో రూ.25 ,48,725 ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. దుర్గమ్మను మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్.సవిత, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, గల్లా మాధవి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ దర్శించుకున్నారు. వారికి వేద పండితులు వేదా శీర్వచనం చేయగా,ఆలయ ఇఒశీనా నాయక్ అమ్మవారి చిత్రప టం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే వృద్ధులకు, వికలాంగులకు పోలీసు సేవాదళ్ బృందాలు నిరంతరం సేవలందిస్తున్నాయి. దర్శనం కోసం వచ్చే ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వ్యవస్థలకు చెందిన వారు ప్రతి రోజూ ఉదయం ఏడు నుంచి తొమ్మిది మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య మాత్రమే రావాలని ఆలయ ఇఒ శీనా నాయక్ స్పష్టంచేశారు.ప్రతి రోజూ సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు ఆలయశుద్ధి, నైవేద్య ం, పంచ హారతుల సందర్భంగా బంగారు వాకిలి నుండి దుర్గమ్మదర్శనానికి అనుమతిలేదని పేర్కొన్నారు.



# పిపిపి తోనే లక్ష్యాల సాధన : సిఎం చంద్రబాబు

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** వైద్యారోగ్యరంగంలో మౌలిక సదుపాయలతో పాటు అనుకున్న లక్ష్యాలను వేగవంతంగా సాధించాలంటే పిపిపి మోడ్‌లో ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శాసనసభలో మంగళవారం వైద్యారోగ్యశాఖపై జరిగిన చర్చలో సిఎం పవన్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ విధానంలో రాబోయే రెండు సంవత్సరాల్లో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని చెప్పారు. ఆర్థిక సంస్కరణలో భాగంగా ఈ విధానం ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు. దీనిలో 33 ఏళ్ల తర్వాత తిరిగి ఆయా ప్రాజెక్టులు ప్రభుత్వ చేతుల్లోకి వస్తాయన్నారు. ఐఐటి చెన్నై. ఉదయపూర్, నాగపూర్ వంటి ప్రతిష్మాత్మక సంస్థలు సైతం కొన్ని ప్రాజెక్టులను పిపిపి విధానంలో చేపట్టాయని చెప్పారు. గతంలో పిపిపి విధానంలో చేపట్టిన జేగూరుపాడు విద్యుత్తు ప్రాజెక్టు కాలపరిమితి ముగిశాక నేడు ప్రభుత్వం చేతికి వచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 38 మెడికల్ కళాశాలలు ఉండగా అందులో ప్రభుత్వ రంగంలో 18,ప్రైవేట్‌రంగంలో మరో 18 ఉన్నాయని, వీటితో పాటు ఎయిమ్స్‌మెడికల్ కాలేజీ, గీతం యూనివర్శిటీలో మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు. వైసిపి రాజకీయ లబ్ధి కోసం ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తూ మెడికల్ కళాశాలలపై ప్రజలను మభ్య పెడుతోందన్నారు. గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనరు కోటాలో ప్రతి కాలేజీలో 64 సీట్లు ఉంటే కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోందని, మొత్తం మీద ప్రతి కాలేజీలో 11 సీట్లు ఎక్కువగా పేదలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.8480 కోట్లతో మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని చెప్పి ఐదేళ్లలో కేవలం రూ.1550కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే రూ.787కోట్లు ఖర్చుపెట్టామన్నారు. వైసిపి పాలన తరహాలో నిర్మాణాలు చేపడితే మరో 15 ఏళ్ల సమయం పడుతుందన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణం పిపిపి విధానంలో చేపట్టినా వైద్యసేవలు ఉచితంగానే ఉంటాయని, ఔట్ పేషెంట్ విభాగం సేవలు, మందులు, ఇతర ఆరోగ్యసేవలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు.

2వ పేజీలో










# సారా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** నవోదయం ద్వారా జిల్లాలో 8 మండలాల్లో 29 గ్రామాల ను సారా రహిత గ్రామాలు గా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు నవోదయం 2.0 కార్యక్రమాల అమలు పై జిల్లా స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్ర మా లను పటిష్టంగా అమలు చేస్తూ సారా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సారా పూర్తిగా అపరిశుభ్ర అశాస్త్రీయ పద్ధతులతో తయారు చేస్తారని విషపూరిత రసాయనాలు వినియో గిస్తారని ఆరోగ్యం పూర్తిగా పాడైపోతుందనీ సామాజిక ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిని కుటుంబాలు చిన్న భిన్న మైపోతాయన్నారు నాటు సారాకు బానిసలు అయిన వారికి పునరావాసం కల్పిం చి సారా అమ్మకమే వృత్తిగా జీవించే వారికి ప్రత్యామ్నా య ఉపాధి అవకాశాలు జీవనోపాదులు రుణాలు రాయితీలతో కల్పించడం జరుగుతోందన్నారు. సారా త్రాగడం వల్ల కాలేయం మూత్రపిండాలు మెదడు నాడీ వ్యవస్థ నరాల తీవ్ర ప్రభావం ఉంటుందని కుటుంబం సామాజికంగా వెనుకబడుతుందని సమాజ వికాసానికి పల్లె ప్రగతికి మహిళల రక్షణకు అడ్డంకులు ఏర్పడతాయ న్నారు ఆర్థిక అంశాల పై తీవ్ర దుష్ప్రభావాలు కూడా ఏర్పడతాయన్నారు.సారా మహమ్మారిని తరిమి కొట్టి సారా రహిత గ్రామాల ను తీర్చిదిద్దాలన్నారు. నాటు సారాను పూర్తిగా నిర్మూలిం చి సారా రహిత గ్రామాలను స్వర్ణాంధ్ర కు సోపానాలుగా తీర్చిదిద్దాలని సూచించా రునవోదయం 2.0 సారా రహిత గ్రామాలుగా తీర్చిది ద్దే ముఖ్యమైన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుం టున్న కీలక చర్యలు పాల సీల ద్వారా గ్రామాల్లో నాటు సారా నిర్మూలన, ప్రజల ఆరోగ్య భద్రతకు, సామాజి క మార్పుకు అంకితభా వంతో కృషి చేయాలన్నారు . సారా తయారీ విక్రయ కేంద్రాలను గుర్తించి, పదే పదే దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం. నిబంధనలు ఉల్లంఘించే వారిపై పిడి చట్టం కింద కఠిన చర్యలు గైకొనాల న్నారు గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు, ప్రచార రథాలు, స్ట్రీట్ ప్లేలు, పోస్టర్లు, పత్రికలు, స్వయం సహాయక సంఘాల ద్వారా మద్యం ముప్పు, దుష్ప్ర భావాలను వివరిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపా దుల కొరకు విక్రయాల్లో ఉన్న కుటుంబాలకు బ్యాంకు రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి అవకా శాలు కల్పించాలన్నారు ఇతర ప్రభుత్వ పథకాల కల్పన, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ఇవ్వడం ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమిష్టిగా సారా రహిత గ్రామాలను, తీర్చి దిద్దాలన్నారు.ఇవన్నీ కలిపి నవోదయం 2.0 ద్వారా సారా రహిత గ్రామాల అభి వృద్ధికి నూతన దారులు, ఆరోగ్యమైన భవిష్యత్తు ఏర్పడేలా చర్యలు చేప ట్టాలన్నారు. తొలుత ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ వి రేణుక పవర్ పాయింట్ ప్రజెంటేష న్ ద్వారా నవోదయం కార్య క్రమాల అమలుతీరు సాధించిన ప్రగతిని అధికా రులకు వివరించారు.

ఇప్పటివరకు జిల్లాలో ఆలమూరు పి గన్నవరం ఆత్రేయపురం మండలాల లో సుమారు 29 గ్రామాల ను సారా రహిత గ్రామాలు గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

అదేవిధంగా ప్రత్యామ్నాయ జీవనోపా దుల కొరకు మూడు కుటుం బాలను గుర్తించామన్నారు. వీరిలో ఒకరికి హెూటల్ రెండోవారికి బడ్డీ వ్యాపారం మూడో కుటుం బానికి రవాణా వాహనం యూని ట్లకు డిఆర్డిఏ ద్వారా రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా, డిఆర్ఓ కే మాధవి, సాంఘిక సంక్షేమ శాఖ సాధికార అధికారిణి పి. జ్యోతిలక్ష్మి దేవి,డిఆర్డిఏ పిడి గాంధీ, జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ వి ప్రసాద్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది

- జీరో అవర్లో సమస్యల వెల్లువ
- నల్లబర్లీ పొగాకు కొనుగోలు నిలిచిపోయింది : పుల్లారావు



**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆర్అండ్బి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నిధులు వచ్చినా విడుదల చేయడం లేదని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరకత వ్యక్తమవుతోందని అసెంబ్లీలో అధికారపక్ష సభ్యులు తెలిపారు. మంగళవారం శాసనసభ జీరో అవర్లో పలువురు సభ్యులు వివిధ అంశాలపై మాట్లాడారు. రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉ న్నాయని, కొన్ని చోట్ల పనులు చేసినా డబ్బులు ఇవ్వకపోవడంతో మిగిలిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలిపారు. రోడ్లపై వాహనాలు తిరగాలంటే ఇబ్బందిగా ఉందని, ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని చెప్పారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు రోడ్లను వెంటనే బాగు చేయించాలని కోరారు. వెంటనే నిధులు విడుదల చేయించాలని కోరారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్బాషా మాట్లాడుతూ తన నియోజకవర్గంలో తాగునీరు సమస్య ఉందని అన్నారు. ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉందనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ ఉత్తర బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో 18 పోస్టులు తాత్కాలికంగా నియమించారని, వారిని పర్మినెంటు చేయాలని కోరితే లోకేష్ కార్యాలయం చెబితేనే చేస్తామంటున్నారని అన్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి వారి నియామకాలు పూర్తి చేయాలని కోరారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు 2,200 టన్నులు కొనుగోలు చేశారని, ఇంకా రైతుల వద్ద పెండింగ్లో ఉ ందని తెలిపారు. కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో 20 క్వింటాళ్లకుపైబడి పొగాకు పండించిన రైతుల వద్ద పత్తి నిలిచిపోయిందని తెలిపారు. . పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ఎల్లన్నపేట మండల పరిధిలో ఇప్పటికీ పోలీసుస్టేషన్ లేదని, నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్లేదని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే ఒరిస్సా ఫైరింజర్లు వస్తున్నాయని తెలిపారు. జక్కంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పంచాయతీరాజ్ కార్మికులకు జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నామని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన కాళహస్తి దేవాలయం పరిధిలో ఆస్పత్రి లేదని, అక్కడ ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని దేవాలయానికి అనుబంధం చేయాలని తెలిపారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఎర్వివిఎన్కె రంగారావు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీలకు నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ ఉండేదని, దాన్ని పునరుద్ధరించాలని కోరారు. దీనికి పలువురు సభ్యులు బల్లలు చరిచి తమ మద్దతు ప్రకటించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన అభిప్రాయం కూడా అదేనని, గతంలో నిధులు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలందరూ ముఖ్యమంత్రిని కలిసి దీనిపై ఒప్పించుకుని నిధులు రాబట్టుకోవాలని కోరారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాదు మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలు మునిగిపోతున్నాయని, వాటిని మెరక చేయిం చాలని, గృహ నిర్మాణశాఖ మంత్రిని కోరారు.కావలి ఎమ్మెల్యే దుగమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో కాలువలు సరిగాలేక పొలాలు నీటమునుగు తున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు.. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా మాట్లాడారు.

# పిపిపి తోనే లక్ష్యాల సాధన : సిఎం చంద్రబాబు

ఒకటి తరువాయి

### ప్రైవేటు ఆస్పత్రుల్లో 90 శాతం సిజేరియన్లు

రాష్ట్రంలో జరుగుతున్న సిజేరియన్లలో 90 శాతం ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఇది మంచిది కాదని, వీటిని తగ్గించాలని ఆయన అన్నారు. మొత్తంమీద రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని, వీటిలో 42శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రమాణాల పెంపునకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రైవేటీకరణ, పిపిపి విధానం మధ్య ఉన్న తేడా గురించి తెలియకుండా వైసిపి నేతలు విషప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 4 కళాశాలలకు టెండర్లు పిలిచామన్నారు.

# గిరిజనులపై ప్రభుత్వ నిర్బంధం అన్యాయం : సిపిఎం

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, వంకావారిగూడెంలో ఆయుధ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామాల్లో పర్యటిస్తున్న గిరిజనులపై ప్రభుత్వ నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. గ్రామసభ, పీసా కమిటీ రెండు, మూడు దఫాలు తీవ్రంగా వ్యతిరేకించినా ప్రభుత్వం ఆయుధ కర్మాగారం పెట్టి తీరుతామని ప్రయత్నాలు చేయడం దారుణమని పేర్కొన్నారు. మంగళవారం శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు ప్రయత్నించిన గిరిజనులు వారికి అండగా ఉన్న వామపక్ష నాయకులపై పోలీసులు దౌర్జన్యం చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. నిరసన తెలిపే అవకాశం లేకుండా సెక్షన్ 144, 30 విధించి నిర్బంధానికి పూనుకోవడం, అరెస్టులకు ప్రయత్నించడం అన్యాయమని పేర్కొన్నారు. భోజనాలు తయారు చేయకుండా వంటలను అడ్డుకోవడం మరీ దుర్మార్గమని వివరించారు. ప్రజల అనుమతి లేకుండా నిర్మాణం చేయబోమని ప్రకటించిన ఎంపి, ఎమ్మెల్యే ఇప్పుడు ప్లేటు ఫిరాయించి గిరిజనులకు అన్యాయం చేసేలా చేస్తున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలు, సారవంతమైన భూములను నాశనం చేస్తే ప్రజలు సహించరని, ప్రభుత్వం షెడ్యూల్డ్ ఏరియా చట్టాలను, గ్రామసభ, పీసా కమిటీ తీర్మానాలను గౌరవించి ఆయుధ ఫ్యాక్టరీ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని గిరిజన గ్రామాలు, భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించి నిర్బంధించడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళితే గిరిజనులు, రైతుల నుండి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఉద్యమానికి మద్దతుగా త్వరలో వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు పర్యటిస్తారని తెలిపారు.

# కదంతొక్కిన మత్స్యకారులు

- కాలుష్య కారక పరిశ్రమలను మూసివేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన
- మా ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టడం లేదంటూ ఆగ్రహం
- హామీని డిప్యూటీ సిఎం నిలబెట్టుకోవాలని డిమాండ్



**యు.కొత్తపల్లి (కాకినాడ జిల్లా) ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** సముద్ర తీరప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలను మూసివేయాలని కోరుతూ మత్స్యకారులు మంగళవారం పెద్ద ఎత్తున కదంతొక్కారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో ధర్నా చేశారు. దివీస్, అరవింద ఫార్మా పరిశ్రమల, రొయ్యలు, హెచరీస్ పరిశ్రమల కలుషిత జలాలను సముద్రంలోకి నేరుగా వదిలేయడంతో మత్స్య సంపద అంతరించిపోతోందని, దీనివల్ల చేపల వేటసాగక తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. తమ ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టడం లేదని, కాలుష్యంపైనా, తమ పరిస్థితిపైనా అధికారులకు పలు దఫాలు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తానని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్య వేట తప్ప వేరే పనిరాని తమను ఆదుకోవాలని కోరుతూ రోడ్డుపై బైఠాయించారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, ఇక్కడి నుంచి కదిలేదిలేదని తేల్చి చెప్పారు. ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ, జాన్, గంటా విజరు కుమార్, నక్క మణికంఠ, సురాడ రాజు తదితర మత్స్యకార నాయకులు, భారీగా మత్స్యకారులు పాల్గొన్నారు. మత్స్యకారుల ఆందోళన నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి వారితో చర్చలు జరిపారు. మత్స్యకార పెద్దలతో కమిటీ వేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డిఒ మల్లిబాబు, అధికారులు పోలీస్ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. మత్స్యకారుల జీవనోపాధికి గండికొట్టొద్దని సిపిఎం యు.కొత్తపల్లి మండల నాయకులు గురాల అప్పారెడ్డి, కాళ్ల నాగేశ్వరరావు, గుర్రాల వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. మత్స్యకారుల ధర్నాకు వారు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. పరిశ్రమ పెడతామంటూ 2004లో భూములను ఒఎన్జిసి సేకరించిందన్నారు. అయితే, ఇక్కడ కాలుష్య కారక ఫార్మా, రొయ్యల పరిశ్రమలు పెట్టారని తెలిపారు. వీటి కాలుష్య జలాలను శుద్ధి చేయకుండా నేరుగా సముద్రంలోకి వదిలేస్తుండడంతో మత్స్యసంపద నాశనం అవుతోందన్నారు. దీనివల్ల ఉపాధి కరువై మత్స్యకారులు వలసపోతున్నారని తెలిపారు. వీరి జీవనోపాధిని కాపాడాలని, కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కలవరపెడుతున్న కలరా!



**గుంటూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కలరా కేసులు కలవరం పెట్టిస్తున్నాయి. ఇప్పటికే గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మహిళ ఈ వ్యాధి బారినపడగా, తాజాగా మరో నాలుగు కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో, కలరా కేసులు ఐదుకు చేరాయి. అతిసార కేసులూ పెరుగుతున్నాయి. దీంతో, తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కలరా అనుమానిత లక్షణాలతో గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్‌లో ఏడుగురు చేశారు. వారిలో తవ్వా నాగలక్ష్మి (పొన్నూరు మండలం ఇటికంపాడు), దగ్గ శారద (తాడేపల్లి మండలం పెనుమాక), డాక్టర్ బి.గీతాంజలి (మంగళగిరి), అబ్దుల్ వహాబ్ (తాడేపల్లి)లకు కలరా నిర్ధారణ అయ్యింది. ఎ.లోకేష్ (మంగళగిరి మండలం నవలూరు), షేక్ ఆసిన్ (విజయవాడ), షేక్ సైదా (పాత గుంటూరు) వైద్యనివేదికలు రావాల్సి ఉంది. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో మంగళవారం నాటికి 92 మంది అతిసార రోగులు చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఈ సంఖ్య 84గా ఉంది. అతిసార ప్రభావిత ప్రాంతాలైన గుంటూరులోని ప్రగతి నగర్, వర్కర్స్ కాలనీ, రామిరెడ్డితోట, సీతానగర్, నెహ్రూ నగర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలను తనిఖీ చేశారు.

# దసరా ఉత్సవాలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి : ఆర్డీవో మాధవి

**అమలాపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** దసరా నవరాత్రి ఉత్సవా లను ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిణి కే. మాధవి లైన్ డిపా ర్ట్మెంట్ అధికారులు, ఉత్సవ కమిటీ పెద్దలు సమ న్వయం వహించాలని సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు డివిజ నల్ అధికారులు ఉత్సవ ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం నిర్వ హించి భద్రతాపరమైన చర్యలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతపరమైన ఉద్యమ అవాంఛనీయ సంఘటనలు పర్యవేక్షిం చేందుకు వీలుగా ఏడు వీధులలో ఏడు డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి స్థానిక గడియారపు స్తంభం వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ కు డ్రోన్లను అనుసంధానం చేస్తూ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తా రన్నారు. ప్రధానంగా ఉ త్సవాల నిర్వహించే ఏడు వీధులలో ఉత్సవ విగ్రహ ఊరేగింపు లకు సంబం ధించిన అడ్డం కులను కమిటీ పెద్దలు సూచిస్తే వాటిని అధికారులు ముందుగా తొలగించ డం జరుగుతుంద న్నారు. ప్రధానంగా పండుగలు, సామాజిక సంఘర్షణలు, వివాదాలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాల న్నారు.అమలాపురంలో విజయదశమి రోజున జరిపే చెడి తాళింఖానా ఉత్సవాలు కోనసీమ ప్రాంతానికి చెందిన అత్యంత ప్రాచీన వేడుకలలో ఒకటన్నారు.



ఈ ఉత్సవాలు 1835 లో ప్రారంభమై ఇప్పటివరకు 189 ఏళ్లుగా నిరాటంకంగా నిర్వహించబ డుతున్నాయ న్నారు.చెడి తాలింఖానా ఉత్సవాలు అమలాపురం పట్టణంలోని ఏడు వీధుల్లో జరుగుతాయనీ, విజయదశమి సందర్భంగా ఆయుధాల ప్రదర్శనలు, వాహన ఊరేగింపులు జరుగుతాయన్నా రు. ఈ ఉత్సవాల్లో కర్ర సాము, కత్తిసాము, అగ్గిబరాటాలు, బల్లాలతో 60 రకాల యుద్ధ విన్యాసాలు ప్రదర్శిస్తార న్నారు .యుద్ధ కళల ప్రదర్శనలో యువకులు, వృద్ధులు పాల్గొన డం ప్రత్యేకత అన్నారు.ఈ ఉత్సవాలకు నాంది పలికినది స్థానిక మహిపాల వీధనీ అక్కడ మొదటి సారిగా చెడి తాలింఖా నా ఉత్సవాలు ప్రారంభం అయ్యాయన్నారు. ఏడు వీధుల్లో ఆయుధ ప్రదర్శ నలు, విన్యాసాలు . తెల్లారు జామున ఆయుధ పూజలు, తాళింగానా ప్రదర్శనల సమ్మేళనం జరుగు తుందన్నారు శరీరంపై కొబ్బరికాయలు, కాయగూరలు పెట్టి కత్తితో నరుకడం వంటి సాహసో పేత కార్యక్రమాలు జరుగు తాయన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు, భద్రతా చర్యలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చెడిపై మంచికి నిక్కచ్చి విజయాన్ని సూచించే లా ఈ ఉత్సవాన్ని నూతనోత్సా హంతో, సామూహికంగా నిర్వహించడం ఘనతను చాటుతుందన్నారు.ఈ ప్రదర్శనలు కోనసీమ , సామాజిక ఐక్యతకు ప్రతిరూ పంగా నిలుస్తున్నాయన్నారు. స్థానికంగా దసరా చెడి తాలింఖానా ఉత్సవాలు ప్రాచీన యుద్ధ కళల సాంప్రదాయానికి, స్థానిక సంస్కృతికి ప్రతీక, విజయదశమి వేడుకల్లో ముఖ్య ఆకర్షణ అన్నారు పూర్తి శాంతి భద్రతల నడుమ శాంతి యుతంగా ఎటువంటి సంఘర్షణలకు తావు లేకుండా దసరా ఉత్సవాలు సజావుగా నిర్వహించాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు పి వీరబాబు, డి ప్రశాంత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, తాహసిల్దార్ అశోక్ ప్రసాద్ ఉత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 12వ పిఆర్‌సి ప్రకటించాలి..సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలి




**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** రాష్ట్రంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులతో సహా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 12వ పిఆర్‌సిని కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వెంటనే జీతాలు పెంచాలని, డిఎ, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఫెడరేషన్ ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జులైలో జరిగిన సమ్మె కాలానికి మున్సిపల్ కార్మికులకు వెంటనే జీతం చెల్లించాలన్నారు. 17 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందాలకు జిఓలు జారీ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన 13 గంటల పని దినాన్ని రద్దు చేయాలని, మహిళలతో రాత్రి షిఫ్టుల్లో పని చేయించే విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన, అనారోగ్యం బారిన పడిన, మరణించిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, గార్బేజ్ కార్మికులకు రూ.21 వేలు, క్లాప్ డ్రైవర్లకు రూ.24,500 జీతాలు చెల్లించాలని, పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచాలని తదితర సమస్యలు పరిష్కరిచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. కార్మికుల సమస్యలపై ఈ శాసనసభ సమావేశాల్లో చర్చించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించకుండా తమది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. ఆప్కాస్‌లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ ఇస్తామన్న హామీని అమలు చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి నూకరాజు మాట్లాడుతూ.. రోజురోజుకూ పట్టణాలు విస్తరిస్తున్నప్పటికీ సిబ్బంది సంఖ్యను పెంచకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పని చేస్తున్న కార్మికులపై భారాన్ని మోపుతుందన్నారు. పాలకుల వారసులకు పదవులు కావాలంటున్నారని, మున్సిపల్ కార్మికులకు వారసత్వపు హక్కు చెల్లదంటున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలిపిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. దళితులుగా ఉన్న కార్మికులకు ఉచితంగా అందాల్సిన 200 యూనిట్ల విద్యుత్‌ను ఎక్కడా అమలు చేయడం లేదన్నారు.

## విద్యుత్ ఉద్యోగ, కార్మికుల మొర ఆలకించండి మహాప్రభూ

**నెల్లూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల సాధనకై దశల వారి ఆందోళన కార్యక్రమానికి విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఉమ్మడి కార్యచరణ సోమవారం శాంతియుత ర్యాలీతో ముగిసింది. గత వారం రోజులుగా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న విద్యుత్ ఉద్యోగ కార్మికుల ఎడల కనీస సానుభూతిగా ప్రభుత్వం వ్యవహరించలేదని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి న్యాయం చేయండి మహాప్రభో అంటూ జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తమ హక్కుల కోసం తాము చేస్తున్న శాంతియుత న్యాయపోరాటానికి ప్రభుత్వం స్పందించాలని సమస్యలు జటిలం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కోరారు. తమ కోర్కెలు వెంటనే తీర్చాలని సెప్టెంబర్ నెల 15, 16 తారీకుల్లో నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం, 17, 18 తారీకుల్లో అన్ని సర్కిల్ ఆఫీసుల్లో జనరేటర్ స్టేషన్స్ ముందు భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించటం, 19, 20 తారీఖుల్లో రిలే నిరాహార దీక్ష 22 తేదీ అన్ని జిల్లా కేంద్రాలలో శాంతియుత ర్యాలీ కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వాలని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించడం జరిగింది. జేఏసీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు విద్యుత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు కార్మికులు ఉమ్మడి కార్యక్రమం, కార్యాచరణను చేపట్టారు.

# ఆశాలు, అంగన్‌వాడీలకు తల్లికి వందనంపై చర్చిస్తాం : మంత్రి లోకేష్

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు తల్లికి వందనం పథకం అమలు చేసే అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారుల వివరాలు చెప్పాలని వైసిపి సభ్యులు వై శివరామరెడ్డి, రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేల్ శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం కోరారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఈ పథకం అమల్లో కోతలు పెట్టారని, చాలా మందికి ఇంకా డబ్బులు పడలేదని విమర్శించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఒకటో తరగతి విద్యార్థులకు అపార్ ఐడీ మంజూరు చేసిన తర్వాత అమలు చేస్తామన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరిన తర్వాత పరిశీలించి నిధులు విడుదల చేస్తామన్నారు. ఎస్సి విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వ వాటా రూ.9వేలే పడ్డాయని, కేంద్రప్రభుత్వం వాటా నిధులు రాగానే జమచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మోషేనురాజు పారిశుద్ధ కార్మికుల ప్రస్తావనను తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు తల్లికి వందనం అమలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినా వారికి అమలు కావడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.10వేలు, పట్టణ ప్రాంతంలో రూ.12వేలు లోపు ఉంటేనే పథకానికి అర్హులని మంత్రి లోకేష్ చెప్పారు. అయితే తరువాత పారిశుద్ధ కార్మికులకు పూర్తిగా మినహాయింపు ఉందని తాను తప్పుడు సమాచారం చెప్పానని లోకేష్ అంగీకరించారు. ఇదే సమయంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు కూడా తల్లికి



వందనం అమలు చేయాలని ప్రభుత్వాని కోరుతున్నారని, దీనిపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పథకం అమలు చేసి రెండు నెలలు పూర్తయినా చాలామంది నగదు జమకాలేదనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఎంతమంది, కేంద్రం నుంచి గ్యాప్ ఎంత ఉందనే సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఆ సమాచారం తన వద్ద లేదని చెప్పిన లోకేష్ తరువాత అందిస్తానని చెప్పారు.

### పెట్టుబడుల కోసం శ్రమిస్తున్నాం : మంత్రి లోకేష్

పెట్టుబడుల కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మండలిలో పరిశ్రమలపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. విశాఖలో ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. టిసిఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఒక్కో కంపెనీ 25 వేల ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. రూ.15 వేలకోట్ల ఎకనామిక్ యాక్టివిటీ క్రియేట్ అవుతుందన్నారు. ఈ రెండు కంపెనీలకు మాత్రమే రూపాయికి భూములిచ్చామని, ఇక ఏ కంపెనీకి ఇవ్వలేదని తెలిపారు. ఈ రెండు కంపెనీలకు భూములు ఇవ్వొచ్చా, ఇవ్వకూడదా? బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇవ్వాలన్నారు. అధికారంలోకి వస్తే కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు కేటాయించిన భూములను రద్దు చేస్తామంటూ వైసిపి బెదిరిస్తోందని, ఈ విషయాన్ని టిసిఎస్ అడుగుతోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. తాము కష్టపడి ఇప్పటికి రూ.10.4 లక్షల కోట్ల పెట్టుబడులకు 340 ఎంఒయు కుదుర్చుకున్నామని తెలిపారు. పరిశ్రమలకు విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటూ మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. 2023లో తాము విశాఖలో నిర్వహించిన సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఒయులు కుదిరాయన్నారు. ఏ సమ్మిట్‌కు రాని ముఖేష్ అంబాని, అదాని, నవీన్ జిందాల్ వంటి వారు కూడా వచ్చారని తెలిపారు. వైఎస్ జగన్‌పై నమ్మకంతోనే పెద్ద పారిశ్రామిక వేత్తలు వచ్చారని గుర్తు చేశారు. విశాఖలో 2005 నుంచి ఇప్పటి వరకు అనేక కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. అదాని డేటా సెంటర్ తమ హయాంలోనే వచ్చిందన్నారు. లూలూ కంపెనీని తాము తరిమేయలేదని, వారు మలేషియాలో అనేక కంపెనీలు, మాల్స్‌లు బోర్డు తిప్పేశారని గుర్తుచేశారు. అలాంటి వారికి ప్రభుత్వ స్థలాలు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు.

# మండలిలో ఉక్కు సెగలు

**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల సాధన, విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడపై శాసన మండలిలో మంగళవారం వాడీవేడిగా చర్చ జరిగింది. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ అంశంపై టిడిపి, వైసిపి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఒక దశలో మంత్రి నారా లోకేష్ ఐదేళ్లు మీరు ఏం పీకారని అనడంతో గందరగోళం నెలకొంది. వైసిపి సభ్యులు పోడియం ను ముట్టడించారు. ఈ వాదనల మధ్యే విశాఖ ఉక్కుకు కేంద్రం రూ. 11,440 కోట్ల రూపాయలు సాయం చేసినందుకు గానూ ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ మంత్రి నారా లోకేష్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని వైసిపిని కోరారు. దీనిపై మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ ప్రభుత్వ రంగంలోనే విశాఖ ఉక్కును పరిరక్షించాలని, పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని పూర్తిగా వెనక్కి తీసుకోవాలని కోరుతూ తాము కూడా తీర్మానం ప్రవేశ పెడతామనిదానిని కూడా ఆమోదించాలని అన్నారు. ఆ మేరకు రెండు తీర్మానాలను ఇరువురు ప్రతిపాదించారు. రెంటినీ ఆమోదిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల సెంటిమెంటల్ ఐకాన్ అని, దానిని ప్రైవేటీకరణ చేయడం తగదన్నారు. ఇప్పటికీ ప్రైవేటీకరణ జరగదని భరోసా లేదన్నారు. ఒక వైపు ఆర్థిక సాయం చేస్తున్నట్టు చెబుతూనే మరో వైపు విభాగాల వారీగా ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు.

### ప్రైవేటీకరణ జరగదు : లోకేష్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేష్ అన్నారు. . గతంలో వైసిపి హయంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని చెప్పిన వారే, ప్రస్తుతం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రొడక్షన్ కెపాసిటీని దాదాపు 80శాతానికి తీసుకువచ్చామన్నారు. 'దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్‌డిఎకు



బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, మేం చర్చిస్తాం, మాట్లాడతాం.' అని లోకేష్ అన్నారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసిపి సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. అయితే, సభ ముగిసిన తరువాత వైసిపి తమ తీర్మానానికి మద్దతు పలికిందని పేర్కొంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు.దీనికిగానూ, వైసిపికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో వైసిపి ప్రవేశపెట్టిన తీర్మానం అసందర్భంగా ఉందని అన్నారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ వెనక్కి తీసుకోండి : బొత్స

బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించాలని, పెట్టుబడులు ఉపంసహరణ వెనక్కి తీసుకోవాలని, సొంత గనులను కేటాయించాలని కోరారు.

ఈమేరుకు తీర్మానం కాపిని చైర్మన్‌కు అందచేశారు. కేంద్రం ఇచ్చిన రూ. 11 వేల కోట్ల నిధులలో ఇప్పటి వరకు వచ్చిన సొమ్ములో జిఎస్‌టి బకాయిలు, బ్యాంకు రుణాలు ఇతర ఖర్చులకు వినియోగించారని బొత్స తెలిపారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపికి మద్ధతు ఇస్తున్న టిడిపి వత్తిడి తెచ్చి అవసరం అయితే మద్ధతు ఉపసంహరించుకుని ప్రైవేటీకరణ ఆపాలన్నారు. గతంలో వైసిపి హయంలో అప్పటి సిఎం జగన్ కేంద్రంపై వత్తిడి తెచ్చి నిలుపుదల చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ విభాగాల వారీగా ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు.

## ప్రతిపక్ష హోదా ఇవ్వండి : జగన్ పిటిషన్



**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు స్పీకర్ తిరస్కరిస్తూ ఇచ్చిన రూలింగ్‌ను సవాల్ చేస్తూ వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారణ చేయనుంది. పతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో కోరారు. దీనిలో అసెంబ్లీ సెక్రటరీ, స్పీకర్ కార్యాలయ కార్యదర్శి, న్యాయ, శాసన వ్యవ హారాల శాఖ కార్యదర్శిలతోపాటు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, శాసనవ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. అసెంబ్లీలో సభా నాయకుడి తర్వాత ప్రతిపక్ష నేతతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించే సంప్రదానికి వీడ్కోలు పలికారని, సీఎం, మంత్రులు ప్రమాణం తర్వాత తనకు అవకాశం ఇచ్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌కు లేఖలు రాశాను. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈనేపథ్యంలో మంత్రి పయ్యావుల మీడియా ద్వారా తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం అసాధ్యం కాదని ప్రకటించారు. పది శాతం సీట్లు రానందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత హౌదా ఇవ్వబోమని బహిరంగంగానే అధికార పార్టీ నేతలు ప్రకటించారు. దీని బట్టి స్పీకర్ రూలింగ్ వెనక ఉన్నదెవ్వరో అర్ధం అవుతోంది.' అని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత హౌదా విషయంలో రాజ్యాంగంలోని 208 అధికరణ కింద నిర్ధిష్టమైన నియమావళి ఉంది. ప్రతిపక్ష హౌదా ఇవ్వాలని ఆయన కోరారు.



# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం..!




**తోటపల్లిగూడూరు ( మనసులో మాట ), సెప్టెంబర్ 23 :** కార్మికులు ప్రాణాలు పణంగాపెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కూటమి (టీడీపీ) ప్రభుత్వం కాలరాస్తోందని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ విమర్శించారు. కూటమి ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి , 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానించడాన్ని వ్యతిరేకిస్తూ తోటపల్లిగూడూరు మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో నరుకూరు సిఐటియు ఆఫీసు నుండి నరుకూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ కార్మికులు ప్రాణాలు పణంగాపెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తోందని విమర్శించారు. పది గంటల పని విధానం తీసుకొచ్చేదానికి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయడానికి కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారు పేర్కొన్నారు. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు దానిని కాపాడటం ప్రతి కార్మికుడికి కర్తవ్యం అని తెలిపారు. 10 గంటల పని అనేది దోపిడీ విధానం అని, ఇది కార్మికుల ఆరోగ్యాన్ని కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 8 గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వ్యక్తిగత జీవనం అనే సూత్రం సాధించడానికి ఎన్నో త్యాగాలు జరిగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో 10 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల హక్కును రక్షించుకోవాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ప్రతి కార్మికుడు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, హేమ, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి శీనమ్మ, ఆటో వర్కర్స్ రఘు, భాష, శీను, బండి శౌరి, ఉంద్రాళ్ళ సీనయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ప్రతిభకు ఉపకారం : శ్రీనివాసులు రెడ్డి



**తోటపల్లిగూడూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతన పరీక్ష నిర్వహిస్తున్నట్లు తోటపల్లిగూడూ రు మండలం వరిగొండ హైస్కూల్ బయాలజీ ఉపాధ్యాయులు వై. శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువు తున్న పేద విద్యార్థులకు ఉపకార వేతనం కోసం డిసెంబర్ 7న జాతీ య ప్రతిభ ఉపకార వేతన పరీక్ష (నే షనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ) జరుగుతుందని శ్రీనివా సులు రెడ్డి తె లిపారు. ఈ మేరకు 2025-26 వి ద్యా సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తుందని ఆ యన చెప్పారు. తెల్ల రేషన్ కార్డు క లిగి తక్కువ ఆదాయం కలిగిన పేద ప్రతిభ విద్యార్థులు ఈ పరీక్షలో ఉ త్తీర్ణులు అయితే తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సం వత్సరం వరకు అనగా నాలుగు సంవత్సరాలు సంవత్సరానికి రూ. 12 వేలు లెక్క న రూ. 48 వేలు స్కాలర్షిప్ పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే దానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రభుత్వం ప్రకటించిదని టీ చర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ప్ర స్తుతం 8 వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మా త్రమే అర్హులని శ్రీనివాసులు రెడ్డి స్ప ష్టం చేశారు.

### పరీక్ష విధానం :

150 మార్కులకు పరీక్ష ఉంటుంద ని తెలిపారు. 90 మార్కులు మెంట లేటి విభాగం 90 మార్కులు సైన్స్ సోషల్ మ్యాథ్స్ 7, 8 తరగతిలో సి లబస్ తో ప్రశ్నాపత్రం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షా సమ యం మూడు గంటలు ఉంటుందని, పరీక్ష తెలుగు మరియు ఆంగ్ల మా ధ్యమంలో ఉ ంటుందని శ్రీనివాసు లు రెడ్డి తెలిపారు.

### ప్రత్యేక శిక్షణ ద్వారా :

ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో పాఠశాల వదిలిన తర్వాత ప్రతిరోజు అదనపు తరగతుల ని ర్వహణ జరిపి ఈ ఎగ్జామ్ కి విద్యార్థులను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. సిలబస్ ప్రకారము వివిధ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి మోడ ల్ ఎగ్జామ్స్ కండక్ట్ చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 10 సంవత్సరాల కాలంలో 22 మంది విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షలు ఉత్తీర్ణులై సంవ త్సరానికి 12 వేల రూపాయలు తీ సుకుంటు న్నారన్నారు. ఈ విధంగా ప్రతిభగల విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందించడం హర్ష దాయకం అన్నారు. ఆసక్తి గలిగిన ప్రతిభ విద్యార్థులకు ప్రత్యేకంగా వా ట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి సెలవు లలో కూడా మార్గ దర్శకత్వం చేస్తున్నట్లు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. డబ్బు లేక చదువు మానేసి పిల్లల కు ఈ పరీక్ష ద్వారా చదువు కొనసాగించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేద ప్రతిభ వి ద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని టీచర్ శ్రీనివాసులు రెడ్డి సూచించారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన..!



**తోటపల్లిగూడూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** మండల కేంద్రం ఇందుకూరుపేటలో ని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ శిభిరం నిర్వహించడం జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం లో జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుధాకర్ రావులు పలు రకాల వ్యాధిగ్ర స్తులకు వైద్య సేవలు అందించారు. అలాగే వ్యాధులపై అవగాహన కలిగించారు. ఎన్ సి డి స్క్రీనింగ్ హెచ్ బి, బి పి, షుగర్ మోనిటరింగ్ చేయడం జరిగింది. వరల్డ్ రోజ్ డే (క్యాన్సర్ బాధితుల స్వాంతన దినం) సందర్భంగా క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు ఓరల్ స్క్రీనింగ్ బ్రెస్ట్ స్క్రీనింగ్ సర్వికల్ స్క్రీనింగ్ పలు రకాల స్క్రీనింగ్స్ పై అవగాహన కలిగించారు అలాగే కొన్ని స్క్రీనింగ్స్ చేశారు. పొగాకు ఉత్పత్తులు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించారు.

# భీమవరం పాత బస్టాండ్ పునఃప్రారంభం



**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారంతో రూ.55 లక్షల వ్యయంతో ఆధునికీకరించిన భీమవరం పాత బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త మంతెన వెంకట సత్యనారాయణరాజు, ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పాల్గొన్నారు. నాలుగు ప్లాట్‌ఫారాలను, శిశువులకు పాలిచ్చే గది, రిజర్వేషన్ అండ్ కార్గో కౌంటర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ భవ్య భీమవరంలో భాగంగా చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారంతో భీమవరం పాత బస్టాండ్‌ను ఆధునికీకరించుకోవడం సంతోషకరమన్నారు. ఏళ్ల తరబడి కనీస మౌలిక వసతులు లేకుండా మహిళలు, పిల్లలు, దూర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారికి సౌకర్యవంతమైన కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకొచ్చి పూర్తిచేసిన రామబద్రిరాజు అందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారన్నారు. రామబద్రరాజు కుటుంబాన్ని ప్రోత్సహించిన లయన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్.కృష్ణంరాజును ప్రత్యేకంగా అభినందించారు. దీనిలో పాలుపంచుకున్న భీమవరం మున్సిపల్ ప్రత్యేక అధికారి కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డిలను అభినందించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, భీమవరం ఆర్‌టిసి డిఎం ఎన్‌విఆర్.వరప్రసాద్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న సూర్యనారాయణరాజు, తహశీల్దార్ రావి రాంబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, లయన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్.కృష్ణంరాజు, స్వచ్ఛంద సేవకులు కంతేటి రామరాజు, స్థానిక నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# దళిత సేవా ఫౌండేషన్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఒంగోలు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం గ్రామం లో బాష్యం స్కూల్ ఆవరణలో దళిత సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు గా తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు గ్రామం కి చెందిన షేక్ కాశింషా, జిల్లా ఉపాధ్యక్షులు గా చీమకుర్తి మండలం నిప్పట్లపాడు గ్రామం కి చెందిన జంద్రాజుపల్లి నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు గా పొదిలి మండలం ఉప్పలపాడు గ్రామం కి చెందిన జంద్రాజుపల్లి ప్రవీణ్,కన్వీనర్ గా సంతనూతలపాడు మండలం గుడిపాడు కి చెందిన ఇంకొల్లు అనిల్, ప్రధాన కార్యదర్శి గా మర్రిపూడి మండలం కాకర్ల కి చెందిన పచ్చావ నరేష్,కోశాధికారిగా గా పొదిలి మండలం ఏలూరు కి చెందిన బచ్చలకూరపాటి ప్రకాష్, కార్యదర్శి గా పొదిలి మండలం ఏలూరు కి చెందిన బండారు భార్గవ్, సహాయ కార్యదర్శి గా యాచవరపు మోహన్, జిల్లా కో కన్వీనర్ గా పడిదపు వీరాంజనేయులు, యూత్ అధ్యక్షులు గా చీమకుర్తి నగర పంచాయతీ కి చెందిన దర్నాసి శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ గా పొదిలి పట్టణం కి చెందిన మోటా పవన్, కో కన్వీనర్ గా గోగినేని వారి పాలెం గ్రామం కి చెందిన దాసరి కృష్ణ,గౌరవ సలహా దారులు గా వేణు గోపాల్, జంద్రాజుపల్లి యలమంద లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశం లో దళిత, బహుజన, గిరిజన ప్రజలకు అండగా ఉంటూ విస్తృతం గా దళిత సేవా ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమం లు చేయాలని తీర్మానం చేశారు.వ్యవస్థాపక అధ్యక్షులు చింతలపాలెం యలమందబాబు మాట్లాడుతూ త్వరలో దళిత సేవా ఫౌండేషన్ నిర్మాణం రాష్ట్ర మంతటా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. నూతనం గా ఎన్నికైన వారిని అభినందించి ఫౌండేషన్ ద్వారా ఉచిత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు లలో మమేకం కావాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు రవి బాబు, పావులూరి హరి వర ప్రసాద్,తోటకూర సురేష్, తోటకూర ఆశీర్వాదం, బూదాల అశోక్,బుదాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఈ.ఐ.ఎల్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిభిరం



**తోటపల్లిగూడూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తోటపల్లిగూడూరు మండలం వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిభిరం జరిగిం ది. భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారు (ఐపిపి) ఎస్. ఈ. ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా ఆధ్వర్యంలో ఈ వైద్య శిభిరం జరిగింది. గ్రామ పరిసర వాసులుకు తమ వంతుగా అందిస్తున్న సేవలలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఎస్.ఈ.ఐ.ఎల్ ప్రతినిధుల తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని ఆహ్వానితులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు వైద్య సేవలందించారు. వృద్ధాప్యంలో చాలందికి కంటి సమస్యలు వస్తున్న నేపధ్యంలో వైద్యం చేయించుకోని పరిస్థితులు ఉంటాయని, వారందరికి కంటి పరిక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్స్, కళ్ళజోడ్లు అందించాలన్న ఉద్దేశ్యంతో కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైద్య శిభిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 30 మందికి ఆపరేషన్స్ అవసరమని వైద్య నిపుణులు గుర్తించారు. మరో 80 మందికి కళ్లద్దాలు పంపిణీ చేయాల్సి వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# జిఎస్టి తగ్గింపుతో సామాన్య మధ్యతరగతికి లాభదాయకం




**కోనసీమ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందించిన ప్రజారంజకమైన జీఎస్టీ గురించి హర్షం వ్యక్తం చేస్తూ మోడీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ఇప్పుడు వరకు ఉన్న జీఎస్టీ స్లాబులను తీసివేసి రెండు స్లాబులు రెండు షాపులకు మాత్రమే పరిమితం చేస్తూ 28 శాతం ఉన్న 18 శాతం నిత్యవసర వస్తువులు అయితే జీఎస్టీ జీరో చేసి ఒక పండుగ వాతావరణం కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్లకార్డులతో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజి వేమ,బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ భారతదేశంలో నివసిస్తున్న సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఏ పథకం తీసుకొచ్చినా వారికి అందుబాటులో ఉండేలాగ నిర్ణయాలు తీసుకుంటూ ఈ రోజున జీఎస్టీ విషయంలో కూడా సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండేలా వారికి ఆర్థిక స్వావలంబన కలిగి తక్కువ ఖర్చు ఎక్కువ ఆదాయం అనే రీతిగా అందించిన, ఈ జీఎస్టీ హర్షణీయ మన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మండల హెడ్ క్వార్టర్ లో గ్రామాల్లో కూడా బిజెపి కార్యకర్తల ద్వారా జిఎస్టి గురించి నరేంద్ర మోడీ, సీతారామన్కి పాలభిషేకాలు జరిపారని ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు.



మనసులో మాట
KANCHARLA
బుధవారం 24 - సెప్టెంబర్ - 2025

# పని గంటల పెంపుదారుణం..తక్షణం బిల్లు ఉపసంహరించుకోవాలి

**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కూటమి ప్రభుత్వం కార్మికవర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని, పని గంటలు పెంచుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రారు డిమాండ్ చేశారు. పని గంటల పెంపు బిల్లును సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. భీమవరంలో సిఐటియు ఆధ్వర్యంలో పనిగంటల పెంపు బిల్లును వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా రామ్మోహన్ రారు మాట్లాడుతూ దశాబ్దాల క్రితం 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారన్నారు. దీని స్థానంలో 10 గంటల నుంచి 13 గంటల వరకు పనిచేయించుకోవచ్చని నిబంధనలను సడలించడం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడమేనని విమర్శించారు. రాత్రి సమయాల్లో మహిళలతో పని చేయించుకోవచ్చని కార్మిక చట్టాల సవరణ చేయడం దారుణమన్నారు. పట్టపగలే మహిళలకు రక్షణ లేదని రాత్రి సమయంలో పనులకెళ్లే మహిళలకు ఎలాంటి రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. ఇప్పటికే యంత్రాలు పెరిగి కార్మికులకు పని భారం పెరిగిందని, పని గంటలు పెంచడం ద్వారా కుటుంబాలకు మరింత దూరం పెంచడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడుతుందని తెలిపారు. ఏ రాష్ట్రం అమలు చేయని రీతిలో




కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్‌లు అమలు చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. కార్మికవర్గం 8 గంటల పని నిలుపుకోవడం కోసం పెద్దఎత్తున పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు దండుకుని కార్మికుల పొట్టలు కొట్టే విధంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికే కార్మికవర్గానికి కనీస వేతనాలు అమలు జరగక పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు 8 గంటల పని అమలయ్యే వరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో నేతలు కె.వెంకటేశ్వరరావు, శ్రీను, ఎం.వైకుంఠరావు, బి.వరలక్ష్మి, పిన్నింటి శ్రీను పాల్గొన్నారు. ఆచంట: పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన బిల్లును తక్షణమే విరమించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు అన్నారు. స్థానిక కచేరీ సెంటర్లో 13 గంటల పని దినాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కోకన్వీనర్ నేలపాటి విజయలక్ష్మి, నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, కుసుమ జయరాజు, పి.మోహన్‌రావు, రొక్కాల దేవాదానం, దేవాబత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం 8 నుండి 13 గంటలకు పెంచిన పని గంటల బిల్లు తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ డిమాండ్ చేశారు. స్థానిక నరేంద్ర సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో పని గంటల పెంపు బిల్లును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి.ప్రతాప్, సిఐటియు మండల కన్వీనర్ గుబ్బల గోపీ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు పెంచక పోగా, పని గంటలు పెంచడాన్ని విమర్శించారు. చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం కార్మికుడు 10 గంటలు మాత్రమే చేయాలని చెబుతూ, మరోపక్క ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ అనుమతితో 13 గంటల వరకు చేయించుకోవచ్చని ప్రభుత్వం చెప్పడం బాధాకరమన్నారు. పని గంటల పెంపు బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గార రంగారావు, అడ్డగర్ల అజయ కుమారి, కామన మునిస్వామి, ఎన్. ఆదినారాయణబాబు, అంబటి రామకృష్ణ, ఎం.రమేష్, రామకృష్ణ, వి.ఎ.రాజు, కృష్ణబాబు, రాంబాబు, కె.అయ్యప్ప, సుధీర్‌బాబు, లలిత్ కుమార్, అనంతలక్ష్మి, కుసుమ, కొమరరాణి, దుర్గారావు, సాయి, రమణ, గోవిందరాజు, కేశవ, గంగాధర్ పాల్గొన్నారు. పని గంటల పెంపు బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం 8 గంటల పని వేళలను 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో పెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ ఐల్యాండ్ వద్ద నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను నూటికి నూరు శాతం సమర్థిస్తూ రాష్ట్రంలోని కార్మిక వర్గానికి తీవ్ర ద్రోహం చేస్తోందని ఆయన విమర్శించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ 8 గంటల పని దినాన్ని 6 గంటలకు తగ్గించాలని రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల పోరాటాలు చేస్తుంటే, దీనికి భిన్నంగా 13 గంట లకు పెంచడం ఎవరి ప్రయోజనాల కోసమో చంద్రబాబు ప్రభుత్వం తెలియజేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో శిద్దిరెడ్డి శేషుబాబు, పోతు శ్రీను, అయినాల సత్యనారాయణ, రాజాన గోవింద్, రావి శ్రీనివాసరావు, పప్పల ప్రభాకరరావు, నరమాల కృష్ణ, పులిమంతుల రమణ, పతివాడ నాగేంద్రబాబు పాల్గొన్నారు. పని గంటల పెంపు బిల్లును నిరసిస్తూ వెంటప బస్టాండ్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సానబోయిన కృష్ణారావు, చిలకపాటి పౌలు, చిలకపాటి చిట్టిమేరి, సత్యనారాయణ, వేగి మోహన్‌రావు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**భీమవరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో కలెక్టర్ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ బి.శివన్నారాయణరెడ్డి, పిజిఆర్‌ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 194 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీ నుండి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ దేవాలయాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ఆదేశించారు. అనంతరం స్వమిత్వ, ఇపిటిఎస్ డాక్యుమెంట్స్ అప్లోడింగ్ ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. స్వమిత్వ సర్వేను వేగవంతం చేసి ఈ నెల 27వ తేదీ నాటికి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు .బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేత స్త్రీ నిధి రుణాలు పారదర్శక చెల్లింపులకు బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామ సంఘాల సభ్యులకు బయో మెట్రిక్ డివైజ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డ్వాక్రా సంఘాలకు ప్రతియేటా సుమారు రూ.220 కోట్ల స్త్రీ నిధి రుణాలుగా అందజేస్తున్నామన్నారు. జిల్లాలోని గ్రామ సంఘాలకు 850 బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ బి.శివన్నారాయణరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్‌ఎస్.వేణుగోపాల్, గ్రామ సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీకి ఓటేశారని తమ్ముళ్ల దౌర్జన్యం..ఇంటిని ఆక్రమించి అమ్మేసిన వైనం



**తోటపల్లిగూడూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కూటమి (టీడీపీ) ప్రభుత్వ పాలన లో తెలుగు తమ్ముళ్లు దౌర్జన్యకాండ లతో రెచ్చిపోయారు. వైసీపీకి చెంది న ఓ వ్యక్తి ఇంటిని ఆక్రమించి అమ్మే శారు. బాధితురాలు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరా లు ఇలా వున్నాయి. తోటపల్లిగూ డూరు మండలం కోడూరు పంచా యతీ వెంకటేశ్వరపాలెం గ్రామానికి చెందిన కోడూరు బుజ్జమ్మ అనే మ హిళ పై తెలుగు తమ్ముళ్లు దౌర్జన్యం చేసి, ఇంటి నుంచి బలవంతంగా బ యటకు గెంటేసి, ఇంటిని ఆక్రమిం చి అమ్మేశారు. కోడూరు బిట్–2 1005, 1006 సర్వే నంబర్లలోని 12 అంకణాల ఇంటి నివేశన స్థలాన్ని ఆ ర్.సీ.బి 1683/2016 ప్రకారం ప్రభు త్వం బుజ్జమ్మకు మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం తనకు మంజూరు చేసిన స్థలంలో బుజమ్మ పక్కా ఇంటిని నిర్మించుకొని ఎంతో కాలంగా అందులో నివాసం వుం టోంది. అయితే గత ఎన్నికలలో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిందన్న కక్షతో స్థానిక తెలుగు తమ్ము ళ్ళు బుజ్జమ్మపై దౌర్జన్యానికి పాల్ప డడమే కాకుండా, ఆమెను బలవంతంగా ఇంటి నుంచి బయటకు గేం టేసి అమ్మేశారు. తనకు జరిగిన అ న్యాయాన్ని బాధితు రాలు బుజ్జమ్మ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళింది. తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులను ప్రాధేయపడుతోంది. అధికారులు తనకు న్యాయం చేస్తా రని బాధితురాలు బుజ్జమ్మ వేయి కళ్లతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అంతేకాకుండా తనకు జరిగిన అ న్యాయాన్ని బుజ్జమ్మ కోర్టు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తనపై దౌర్జన్యం చేసి, తన ఇంటిని ఆక్రమిం చిన తెలుగుతమ్ముళ్లపై చర్యలు తీ సుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు బుజ్జమ్మ కోరుతున్నారు. కాగా వైసీపీకి ఓటు వేశారన్న క క్షతో దౌర్జన్య కాండ సృష్టించిన తెలు గుతమ్ముళ్ల అరాచకంపై సర్వత్రా వి మర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నా కుమారుడు ఇంటి నుంచి గెంటి వేశాడు..న్యాయం చేయండి

**నెల్లూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కావలి కి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు ,జిల్లాలో మొట్టమొదటి పీ జి ఆర్ ఎస్ అర్జీని ఆమె వద్ద నుండి స్వీకరించారు. ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని నన్ను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. అని అనేక ఇబ్బందులు పడుతున్నాను. నిలువ నీడ లేకుండా చేశాడు అని.. అయ్యా నన్ను మభ్యపెట్టి రాయించుకున్న ఇంటి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి నాకు న్యాయం చేయాలని ,కలెక్టర్ కు మొరపెట్టుకుంది తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను సూచించారు కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వచ్చి అర్జీ తీసుకున్న విధానాన్ని అక్కడ వాళ్ళని అందరి హృదయాలని కలిచి వేసింది.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈశ్వరీభూషణంకి ఘన సన్మానం

**కందుకూరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** మట్టి పాదం పుస్తకం రచయిత్రి జి ఈశ్వరి భూష ణం కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావటం అభినందనీయం అని బాస పత్రిక సంపాదకులు ఎన్‌జె విద్యాసాగర్ అన్నారు. ఆదివారం రాత్రి పూలే, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దన్యాసి మాల్యాద్రి అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భాస పత్రిక సంపాదకులు విద్యా సాగర్, పీసీ పల్లి ఎంఈఓ లు జి. సంజీవి, ఆర్. శ్రీనివా సులు, కందుకూరు ఎంఈఓ లు మానేపల్లి నాగ కుమార్ శర్మ,, కూనం సుబ్బారెడ్డి, కావలి ఎంఈఓ బండి గోవిం దయ్య లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబే ద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, గురజాడ అప్పారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మారుమూల పల్లెటూరు శాఖవరం పేద కుటుంబంలో పుట్టి డా బీ ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో భోదించు అనే నినా దాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమమంలో ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దిన మట్టిలో ఆణి ముత్యం ఈశ్వరిభూషణం ని రాష్ట్ర



ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు వెతుక్కుంటూ రావటం చాలా అభినందనీయం అని కొనియాడారు. కందుకూరు ఎంఈఓ మానేపల్లి నాగకుమార్ శర్మ మాట్లాడుతూ ఈశ్వరి భూషణం వృత్తి పట్ల అంకితభావంతో పని చేస్తూ సాహిత్యంలో కూడా రాణిస్తున్నారని, పుస్తకాలు చదివితేనే పుస్తకం వ్రాయగల మన్నారు. మరో ఎంఈఓ కూనం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు సహాయం చేస్తూ విద్యలో ప్రోత్సాహం అందించడం ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు ఈశ్వరి భూషణం బాటలు వేశారని కొనియాడారు.పిసీ పల్లి ఎంఈఓ సంజీవి మాట్లాడుతూ పేద పిల్లల చదువులు కోసం ఎంతోమంది దాతల సహకారంతో ప్రోత్సహించడం కోసం ఈశ్వరీభూషణం ఎంతో కృషి చేశారని తెలిపారు.ఎంఈఓ ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారం, తల్లిదండ్రులతో మమేకం అవడం, పేద విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా డ్రాప్ అవుట్స్ తగ్గించి పాఠశాల అభివృద్ధి కోసం ఈశ్వరి భూషణం కృషి చేశారన్నారు. కావలి ఎంఈఓ బండి గోవిందయ్య మాట్లాడుతూ ఈశ్వరీభూషణం సేవలను కొనియాడారు. పూలే,అంబేడ్కర్ ఆలోచన వేదిక నాయకులు మద్దిరాల మాధవరావు,ఎం బుద్ధకోటి ,గడ్డం వెంకట్రావు, డి చార్వాక , ఉపాధ్యాయులు కరేటి వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.అనంతరం ఈశ్వరి భూషణం దంపతులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు .




# కృష్ణానదిపై అక్రమ ప్రాజెక్టులు..ఆలోచనా పరుల వేదిక



**అమరావతి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కృష్ణానదిపై కర్ణాటక, తెలంగాణ అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నాయని, రాష్ట్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వాటిని వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆలోచనా పరుల వేదిక కోరింది. మంగళవారం గాంధీనగర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆలోచనా పరుల వేదిక నాయకులు ఎబి వెంకటేశ్వరరావు, అక్కినేని భవానీప్రసాద్, తుంగా లక్ష్మీనారాయణ మాట్లాడారు. కర్ణాటక, తెలంగాణ తీసుకున్న నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు శరాఘాతంగా మారాయని తెలిపారు. అమల్లో ఉన్న బచావత్ ట్రిబ్యునల్ తీర్పును ఉల్లంఘించి కృష్ణా జలాలను వాడుకునేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రానికి శాశ్వతంగా కోలుకోలేని దెబ్బ తగులుతుందన్నారు. ఆల్మట్టి డ్యామ్ నుండి కర్ణాటక 173 టిఎంసిల నికర జలాలు వినియోగించుకునే హక్కును బచావత్ ట్రిబ్యునల్ కల్పించిందన్నారు. దీనికి 519.60 మీటర్ల ఎత్తుతో ఆల్మట్టి డ్యామ్‌కు అనుమతి కూడా ఇచ్చిందని వివరించారు. అయితే 524.25 మీటర్ల ఎత్తుతో నిర్మించారని, ఇప్పుడు గరిష్టస్థాయిలో నీటిని నిల్వచేసి 303 టిఎంసిలు వాడుకునేందుకు వీలుగా రూ.70 వేలకోట్లతో భూసేకరణ, కాలువల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడానికి కర్ణాటక మంత్రివర్గం ఈ నెల 16న ప్రత్యేకంగా సమావేశమై నిర్ణయించిందని వివరించారు. 372 టిఎంసిల వినియోగ సామర్థ్యంతో 16 ప్రాజెక్టుల నిర్మాణానికి సమగ్ర అధ్యయన నివేదికలను వెంటనే రూపొందించాలని తెలంగాణ ప్రభుత్వం జిఓ కూడా ఇచ్చిందని వివరించారు.